విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు

నెల్లూరు జిల్లా

అయ్యన్నపాత్రుడు అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నాం

---- నెల్లూరు పార్లమెంట్ టిడిపి మీడియా కో ఆర్డినేటర్ జలదంకి సుధాకర ----

విశాలాంధ్ర - నెల్లూరు రూరల్ : తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీమంత్రి చింతకా యలఅయ్యన్నపాత్రుడుపై కృష్ణాజిల్లా పోలీసులు కేసు నమోదుచేసి విశాఖపట్నం విమా నాశ్రయంలో అక్రమంగా అరెస్టుచేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్న నెల్లూరు పార్లమెంటు తెలుగు దేశం పార్టీ మీడియా కోఆర్డినేటర్ జలదంకి సుధాకర్. ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి యువ గళం సారధి నారా లోకేష్ బాబు, తెలుగుదేశం పార్టీ జాతీయ, రాష్ట్రస్థాయి నాయకులపై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పేర్ని నానివల్లభనేనివంశీ, కొడాలి నాని, అంబటి రాంబాబు, ఆర్.కే. రోజా చేసిన, చేస్తున్న అనుచిత వ్యాఖ్యలపై కేసులు ఉండవా అని పోలీసు అధికారులను జలదంకి సుధాకర్ ప్రశ్నించారు. పోలీసు అధికారులు అందరిని ఒకేలా చూడాలని ఒకరిని నెత్తికెత్తుకొని మరొకరిని కింద పడేస్తామంటే మంచిదికాదన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రజాప్రతినిధులకు, ప్రజలకు అందరికీ చట్టం ఒకేలాఉండాలని, చట్టం కొందరికి చుట్టం కాకూడదని అది చూసు కోవలసిన బాధ్యత పోలీసు అధికారులపై ఉందని జలదంకి సుధాకర్ గుర్తుచేశారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి అధికారం శాశ్వతంకాదని తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తుందని ఏస్థాయి అధికారి కూడా తప్పు చేయకుండా చూసుకోవాలని, ఉద్దేశపూర్వకంగా తప్పుచేసే అధికారులను గుర్తుపెట్టు కుంటామని జలదంకి సుధాకర్ ఘాటు వ్యాఖ్యలుచేశారు. బీసీ కులానికి సంబంధించిన నాయకులు అంటే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి, జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వానికి చులకన భావం ఎందుకో సమాధానం చెప్పాలని జలదంకి సుధాకర్ డిమాండ్ చేశారు.

పిడూరు పాలెంలో పోషణ మహా వారోత్సవం

విశాలాంధ్ర - మనుబోలు: మనుబోలు మండలం పిడుగురు పాలెంలో వెంకటాచలం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ విజయలక్ష్మి ఆదేశాల మేరకు పోషణ మహా వారోత్సవము ఆగస్టు ఒకటి నుండి సెప్టెంబర్ ఒకటో తేదీ వరకు నిర్వహించడంలో భాగ ంగా మనుబోలు ఐసిడిఎస్ సెక్టర్ సూపర్వైజర్ రమణమ్మ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రారంభి ంచారు. ఈ సందర్భంగా గర్భవతులు బాలింతలు తల్లులను పిలిపించి వారికి పోష్టికాహార మరి యు రక్తహీనత గురించి వివరించారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలు ఉండే ఆహారం తీసుకోవాలని ముఖ్యంగా వివరించారు. వ్యక్తిగత పరిశుభ్రత బాల్యవివాహాలు పై అవగాహన కల్పించారు. గర్భవతులు ప్రతిరోజు పాలు గుడ్లు తీసుకోవాలని సూచించారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం వెంకటరమణయ్య అంగన్వాడీ టీచర్లు డి. సంపూర్ణ, టి.రాధా,ఎం.ఉమామహేశ్వరి,సిహెచ్‌దొరసానమ్మ,బాలింతలు,గర్భవతులు పాల్గొన్నారు.

వ్యవసాయ అధికారి ఆధ్వర్యంలో రైతులకు శిక్షణా కార్యక్రమం

విశాలాంధ్ర - కందుకూరు రూరల్ : కందుకూరు మండల వ్యవసాయాధికారి కార్యాలయంలో నెల్లూరు ఆత్మ సౌజన్యంతో మండల వ్యవసాయాధికారి వి. రాము అధ్వర్యంలో రైతులకు పంటల సాగుకు సమాయత్తంకు సంబంధించి శిక్షణా కార్యక్రమం జరిగినది, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన శాస్త్రవేత్త డాక్టర్ అనురాధ మాట్లాడుతూ రైతులు ప్రస్తుతం మినుము పంటలో తీసుకో వలసిన జాగ్రత్తలు, అలాగే వర్షాలు పడితే ఈ నెలాఖరు లోపల పియు 31 లేదా పియు 38 రకాలను కార్బన్ డైజీమ్ తెగులు మందుతో విత్తన శుద్ధి చేసి వేయాలని, మిరప, పొగనార్లు వేసే రైతులు ఎత్తైన బెడ్ తయారు చేసి, నీరు బయటకు పంపే విధంగా చేయాలని తెలిపారు, కంది పంట వేసే రైతులు ఎల్ఆర్‌జి 105 రకాలను నెలాఖరు వరకూ వేసుకోవచ్చు అని తెలియజే శారు,అలాగే వేరు కుళ్ళు తెగులు రాకుండా పంట మార్పిడి అయిన కొర్ర, శనగ వేసుకోవాలని, సజ్జ/నువ్వు తర్వాత పొగాకు వేసుకోవాలని తెలిపారు, కందుకూరు సహాయ వ్యవసాయ సంచాల కులు డాక్టర్ పి. అనసూయ మాట్లాడుతూ రైతులు అందరూ మీ ఆర్‌బికె పరిధిలో కావలిసిన ఎరువులను ముందుగానే తెప్పించుకొని సద్వినియోగం చేసుకోవాలని, పంట వేసిన తర్వాత ప్రతి రైతు పంట నమోదు చేసి, కెవైసి చేసుకోవాలని తెలియజేశారు, వి.రాము మాట్లా డుతూ,ప్రభుత్వం ఇచ్చిన మధతు ధరలకు అనుగుణంగా రైతులు పంటలు వేసుకోవాలని, వ్యవసా యశాఖ ద్వారా వచ్చే అన్ని పథకాల్ని సద్వినియోగం చేసుకోవాలని , చిరు ధాన్యాలు అయిన కొర్ర, రాగి, సజ్జ జొన్న,సాగు చేసుకావాలని కోరారు, అలాగే ప్రకృతి వ్యవసాయ అధికారి పి మాధవ మాట్లాడుతూ 9 రకాల విత్తనాలను వేసుకొని అన్నింటిలో దిగుబడి సాధించి , సంవత్సరం రోజులు డబ్బులు తీసుకోవాలని సూచించారు,కార్యక్రమంలో వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు

వైఎస్ఆర్‌కు ఘన నివాళులు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వర్యులు కీ.శే డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 14వ వర్ధంతి సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాల్లో రాజశేఖర్ రెడ్డి విగ్రహాల వద్ద ఘననివాళులు అర్పించిలని మండల జెసిఎస్ కన్వీనర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రజాప్రతినిధులుసీనియర్‌నాయకులుసచివాలయకన్వీనర్లు , గృహ సారధులు ,కార్యకర్తలు ,వాలంటీర్లు, వైఎస్ఆర్ అభిమానులు పాల్గొని కార్యక్రమం విజయ వంతం చేయాలని ఒక ప్రకటనలో తెలిపారు

విద్యార్థులు బైజ్యూస్ ట్యాబ్‌లు వినియోగించాలి

-విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే రీతిలో బోధన

విశాలాంధ్ర - మనుబోలు: విద్యార్థులలో అభ్యసన, సామర్థ్యం పెంచేందుకు సులభతరంగా అర్థమయ్యే రీతిలో బైజుస్ ద్వారా బోధన అందిస్తున్నామని కమిషనర్ ఆఫ్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ నందలి ఐ.టీ వింగ్ నోడల్ అధికారి రమేష్ తెలిపారు. శుక్రవారం ఆయన స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు ఇచ్చిన ట్యాబ్ లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత డిసెంబర్ నెలలో రాష్ట్రంలో 518740 ట్యాబ్ లను విద్యార్థులకు, ఉపాధ్యా యులకు అందించడం జరిగిందన్నారు. విద్యార్థులకు సరైన అవగాహన లేక పనిచేయడం లేదని చెపుతున్నారని తెలిపారు. ట్యాబ్‌లలో చిన్న చిన్న లోపాలు ఉంటే వాటిని సరిచేయడానికి ప్రతి మండలంలో ఇద్దరు ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. త్వరలో రాష్ట్ర ప్రభుత్వం సొంతంగా తయారు చేసిన ఇంగ్లీష్, తెలుగు, హిందీ సబ్జెక్టు విషయాలను ట్యాబ్ లద్వారా కంటె ంట్ ఏర్పాటు చేయడానికి సన్నాహాలు చేస్తున్నామని, ఇప్పటికే ఈ-పాఠశాల, డిటీహెచ్ ల ద్వారా అందిస్తున్నన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.డేవిడ్,సమగ్రశిక్ష ఏపీవో ఏ.ప్రసాద్, డిస్ట్రిక్ట్ నోడల్ ఆఫీసర్ కెవిఆర్ మూర్తి పాల్గొన్నారు.

తెలుగుదేశం పార్టీ పంచాయతీ అధ్యక్షులుగా ఏదోటి కోటీశ్వరావు



విశాలాంధ్ర - రాపూరు : రాపూరు మేజర్ పంచాయతీ తెలుగు దేశం పార్టీ అధ్యక్షులుగా ఏదోటి కోటీశ్వరావు ను తిరుపతి పార్ల మెంట్ అధ్యక్షులు నరసింహ యాదవ్ ఆదేశాల మేరకు మాజీ ఎంఎల్ఏ వెంకటగిరి నియేజక వర్గ ఇంచార్జీ కురుగొండ్ల రామకృష్ణ ఉత్తర్వులతో ఏదోటి కోటీశ్వరావును రాపూరు మేజర్ పంచాయతీ టిడిపి అధ్యక్షులుగా నియమించడం జరిగిందని తెలుగు దేశం పార్టీ నాయకులు తెలియజేసారు.

9న నెల్లూరులో జరిగే సదస్సుకు ప్రవీణ్ ప్రకాష్ హాజరు

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు : సెప్టెంబర్ 9న పాఠశాల విద్య ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్‌ని నెల్లూరుకు ఆహ్వానించినఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి.విజయవాడలో పాఠశాల విద్య ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ నితూర్పు రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి కలిశారు. సెప్టెంబర్ 9న ప్రభుత్వ ఉపాధ్యాయులు, విద్యార్థులకు నెల్లూరులో గౌరవ ప్రవీణ్ ప్రకాష్ చే నిర్వహించే విషయమై చర్చించారు. దానికి ప్రవీణ్ ప్రకాష్ సదస్సుకు విచ్చేస్తానని తెలియజేశారు.

శ్రావణ శుక్రవారం సందర్భంగా పూజలు

విశాలాంధ్ర - కొండాపురం: మండలంలోని తూర్పు ఎర్రబల్లి గ్రామంలో నాగారపుమ్మ అమ్మ వారి గుడిలో శ్రావణ శుక్రవారం సందర్భంగా పూజలు నిర్వహించారు. పూజారి స్తోత్రాలతో భక్తులు భక్తులు భక్తీ శ్రద్దలతో అమ్మవారిని దర్శించుకొని మొక్కలు తీర్చుకొని తీర్థప్రసాదారులు స్వీకరించారు .

చిన్నారుల ఆరోగ్యం పైదృష్టి పెట్టండి : కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: జిల్లాలో పౌష్టికాహార లోపంతో ఎదుగుదల లేకుండా ఉన్న 4వేల మంది పేద చిన్నారుల ఆరోగ్యంపై దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ ఎం హరి నారాయణన్ జిల్లా వైద్యశాఖ అధికారిపెంచలయ్యను ఆదేశించారు.పిల్లలు పౌష్టికాహార లోపంపై కలెక్టర్ ఛాంబర్‌లో డిఎంఎన్హెచ్ఓ డిసిహెచ్ఎస్, పిడి ఐసిడిఎస్‌లతో కలెక్టర్ గురువారం సమీక్ష చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎదుగుదల లోపించిన పేద చిన్నారులకు పీడియాట్రిషన్లతో వైద్య సేవలు అదేవిధంగా డియంహెచ్ఓ బాధ్యత తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో వయసుకు తగిన ఎత్తు, బరువు, ఎదుగుదల లోపించిన పిల్లలు లెక్కల ప్రకారం సుమారు 4 వేల మంది వరకు ఉన్నారని ,వారందరికీ పిల్లల వైద్యులతో పరీక్షలు నిర్వహింపజేసి ప్రోటీన్లు ,విటమిన్లు కలిగిన మందులు, అందజేసేందుకు కృషి చేయాలన్నారు .

జిల్లాలోని పీ.హెచ్.సిలో పదిమంది పీడియాట్రీ షియన్స్ అందుబాటులో ఉన్నారని ఒక్కొక్కరు రోజుకు కనీసం పది మందిని చూస్తే పేద చిన్నారులు ఆరోగ్యంగా ఎదగడానికి అవకాశం ఉంటుందన్నారు. అవసరమైతే స్వచ్ఛంద సంస్థలు, పెద్ద వైద్య శాలల ,సంస్థల, దాతల, ప్రభుత్వ ఉద్యోగుల సహాయం తీసుకుని పేద పిల్లలకు పోషక విలువలు కలిగిన ఆహారం అందించ డానికి కృషి చేయాలన్నారుప్రతి రోజూ ఎంత మంది ఇలాంటిపిల్లలకుప్రభుత్వ పిడియాట్రీసియన్లువైద్యసేవలుఅందిస్తున్నరోజిల్లావైద్యశాఖఅధికారిమానిటర్చేయాలనీకలెక్టర్ సూచించారు.

---- రైతాంగానికి ----

అన్ని సేవలు ఇస్తున్నాం: మంత్రి

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు : రాష్ట్రం లోని రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతాంగానికి అవసరమైన అన్ని సేవలు అందిస్తూ, రైతుల సంక్షేమమే ధ్యేయంగా రైతుల అభివృద్ధే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తున్నదని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అన్నారు. వైఎస్సార్ రైతు భరోసా పథకం ద్వారా రాష్ట్రంలోని పంట సాగుదారు హక్కు పత్రాలు (సీసీఆర్సీలు) పొం దిన వారిలో అర్హులైన 1,46,324 ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు చెందిన కౌలు రైతులు, దేవాదాయ భూముల సాగుదారులకు తొలి విడత రూ.7500 చొప్పున వరుసగా ఐదవ విడతలు వైఎస్సార్ రైతు భరోసా సాయంగా రూ.109.74కోట్లు, పంట నష్టపోయిన 11,373 మంది రైతులకు ఇన్పుట్ సబ్సిడీగా రూ.11.01కోట్లు మొత్తం రూ.120.75 కోట్ల రూపాయలను రైతుల ఖాతాలకు జమ చేసే బృహత్తర కార్యక్రమాన్ని శుక్రవారం తాడే పల్లిలోని ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం నుండి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రారంభించారు. రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖామాత్యులు కాకాణి గోవర్ధన్, తాడే పలిలోని ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం నుండి ఈ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ, వైఎస్ఆర్ రైతు భరోసా- పిఎం కిసాన్ పథకాన్ని 2019 అక్టోబర్ నెలలో ప్రారంభించుకొని ఈ పథ కాన్ని శ్రీ వై.ఎస్. జగన్మోహన్‌రెడ్డి నాయకత్వంలో సమర్ధ వంతంగా నిర్వహించుకొంటూ పెట్టుబడి సాయం కింద సంవత్స రానికి 13,500 రూపాయలు వంతున అందచేయడం జరుగుచు న్నదన్నారు. అదేవిధంగా కౌలు రైతులకు సంబంధించి పూర్తి స్థాయిలో రాష్ట్ర ప్రభుత్వం భరిస్తూ పెట్టుబడి సాయం కింద ఈ సంవత్సరం 1,46,324 ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు చెందిన కౌలు రైతులు, దేవాదాయ భూముల సాగుదారులకు తొలి విడత రూ.7500 చొప్పున వరుసగా ఐదవ విడత వైఎస్సార్ రైతు భరోసా సాయంగా రూ.109.74కోట్ల ఆర్థిక సహాయాన్ని ఈ రోజు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బట్టన్ నొక్కి నేరుగా లబ్ధిదా రుల ఖాతాల్లో జమచేసే కార్యక్రమాన్ని, అదే విధంగా ఏ పంట సీజన్లో అయితే పంట నష్ట పోతారో అదే సీజన్లో రైతులకు నష్ట పరిహారం చెల్లించడం జరుగుతుందని ముఖ్యమంత్రి ప్రక టించిన విధంగా 2023 మే మాసం నుండి ఆగష్టు మాసం వరకు రాష్ట్ర వ్యాప్తంగా పంట నష్ట పోయిన 11,373 మంది రైతు లకు ఇన్పుట్ సబ్సిడీగా రూ.11.01కోట్లు మొత్తం రూ.120.75 కోట్ల రూపాయలను రైతుల ఖాతాలకు జమ చేసే బృహత్తర కార్యక్రమాన్ని ఈ రోజు ముఖ్యమంత్రి క్యాంపు కార్యా లయం నుండి ముఖ్యమంత్రి శ్రీ వైయస్.జగన్మోహన్ రెడ్డి ప్రారంభి స్తున్నట్లు తెలి పారు. ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ ముఖ్య మంత్రి శ్రీ వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి రైతుభరోసా పథకం కింద రైతులకు పెట్టుబడి సాయం అందచేయడం, పంట నష్ట పరిహారం చెల్లింపు కార్యక్రమాన్ని సమర్ధ వంతగా అమలు చేయడం వలన నేడు రాష్ట్రంలో పంట దిగుబడి కూడా పెరగడంతో పాటు గిట్టుబాటు ధరలు లభిస్తూ రైతులు ఆనందంగా వున్నారని మంత్రి అన్నారు. ఈ సందర్భంగా నెల్లూరు కలెక్టరేట్ లోని తిక్కన ప్రాంగణంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ శ్రీమతి ఆనం అరుణమ్మ, జిల్లా కలెక్టర్ యం. హరి నారాయణన్, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ దొడ్డంరెడ్డి నిరంజన్ బాబు రెడ్డి,జిల్లా వ్యవసాయ శాఖాధికారి సుధాకర్ రాజు, జిల్లా ఉద్యాన శాఖాధికారి సుబ్బారెడ్డి, ఎపిఏంఐపి పిడిశ్రీనివాసులు,కౌలురైతుల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

ఆహా క్యాంటీన్ ప్రారంభం

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు : రాష్ట్రంలోని పొదుపు సంఘాలను బలోపేతం చేసే క్రమ ంలో మహిళా సంఘా ల్లోని మహిళ సభ్యులను ఆర్థికంగా ఎదిగేందుకు రాష్ట్ర ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డ మెప్మా ఆధ్వర్యంలో ఆహా క్యాంటీన్లను ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో భాగంగా శుక్రవారం నెల్లూరు రూరల్ నియోజకవర్గంకు సంబంధించి నెల్లూరు నగరంలోని మద్రాస్ బస్టాండ్ కూరగాయల మార్కెట్ ప్రక్కనే మహిళా పొదుపు సంఘాల ఆధ్వర్యంలో ఆహా క్యాంటీన్‌ను నెల్లూరు పార్లమెంట్ సభ్యులు రూరల్ ఇన్చార్జి శ్రీ ఆదాల ప్రభాకర్ రెడ్డి సూచనల మేరకునెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొం డ్రెడ్డి రంగారెడ్డి ప్రారంభించారు. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు రాష్ట్ర ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆహా క్యాంటీన్లను ఏర్పాటుచేయ డం అభినందనీయమన్నారు. పేద ప్రజలకు నాణ్యమైన రుచికరమైన మంచి భోజనాన్ని అందించాలన్న సదుద్దేశ్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తక్కువధరకుఆహా క్యాంటీన్ ఏర్పాటు చేయడం ప్రశంసనీయమన్నారు. ఈ కార్యక్రమంలో 38వ డివిజన్ అధ్యక్షులు దాసరి రాజేష్, జిల్లా వైఎస్ఆర్సిపి ప్రధాన కార్యదర్శి వేలూరు శివ సునీల్ కుమార్ రెడ్డి, సీని యర్ నాయకులు సిహెచ్ హరిబాబు యా దవ్, జిల్లా బిఎస్ఎన్ఎల్ అడ్వై జర్ కమిటీ సభ్యులు వేలూరు శ్రీధర్ రెడ్డి, వైఎస్ఆర్సిపి యూత్ నాయ కులు ముడియాల రామిరెడ్డి, నెల్లూరు పవన్ కుమార్ రెడ్డి, జిల్లా వైఎస్ ఆర్సిపి ఎగ్జిక్యూటివ్ మెంబర్ సిహెచ్ సూరి బాబు, వైఎస్ఆర్సిపి మహిళ నాయకులు ముంగమూరు భార్గవిరెడ్డి, ఎన్ హరిత రెడ్డి, ఆహా క్యాంటీన్ నిర్వకురాలుబెల్లంకొండ భవాని, చింతల జ్యోతి, జరీనా, మహేంద్ర,శైలు, నారాయణమ్మ, రీనా, సింధు, లావణ్య, సోనియా,ప్రతాప్,హైమావతి,సుధాకర్,మహిధర్ తదితరులు పాల్గొన్నారు.

నూతన పింఛన్లు పంపిణీ

విశాలాంధ్ర - వలేటివారిపాలెం: మండలంలోని బడేవారిపాలెంలో జెడ్పిటీసీ ఇంటూరి భారతి,ఎంపీపీ పొనుగోటి మౌనిక, గ్రామపంచాయతీ సర్పంచ్ దార్ల కోటేశ్వరమ్మ ఆధ్వర్యంలో శుక్రవారం నూతనంగా మంజూరైన పింఛన్లను వృద్ధులకు,వికలాంగులకు వితంతువులకు పింఛన్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జెడ్పిటీసీ ఇంటూరి భారతి,ఎంపీపీ పొనుగోటి మౌనిక మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్ని ఇబ్బందులు,కష్టాల్లో ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అర్హులైన వారందరికీ కూడా కుల మతాలకు రాజకీయాలకు అతీతంగా పింఛన్లను 1వ తేదీనే అందిస్తున్నారని పేర్కొన్నారు. దేశంలోనే ఎక్కడ లేని విధంగా ఆంధ్రప్రదేశ్ లో అర్హులైన పింఛన్దారులకు ఒకటవ తేదీనే పింఛన్లను అందించే కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి చేపట్టడం హర్షణీయమన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి మర్రిపూడి మాదవి, నాయ కులు నలమోతు చంద్రమౌళి,లక్ష్మీనరసింహం వలంటీర్లు, సచివాలయ సిబ్బంది,పింఛన్‌దారులు తదితరులు పాల్గొన్నారు.

ముస్లింలకు సముచిత స్థానం కల్పించాలి

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు : ఎన్నికల్లో ముస్లిం జనాభా దామాషా ప్రకారం సీట్లుకేటాయించాలినెల్లూరునగరంలోని స్థానిక పెద్ద బజార్ నందు ముస్లిం ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు మహమ్మద్ జియా ఉల్ హక్ మాట్లాడుతూ రాష్ట్రంలో ముస్లిం జనాభా దామాషా ప్రకారం రాబోయే ఎన్నికలలో ఎమ్మెల్యే సీట్లు ఎంపీ సీట్లు కేటాయిం చాలని, ఏ పార్టీ అయితే కేటాయిస్తుందో ఆపార్టీకి ముస్లింలు వారి విజ యానికి సహకరిస్తారని , ఆవిధంగా డాక్టర్ జాకిర్ హుస్సేన్ రచించిన ముస్లిం డిక్లరేషన్ పుస్తకం మౌలానా ఇల్యాస్ చేతుల మీదుగా ఆవిష్క రించారు. చట సభలలో ముస్లింలకు ప్రాతినిధ్యం లేక వారి సమ స్యలు పరిష్కారం కావడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో జమీయత్ ఉల్మా రాష్ట్ర ఉపాధ్యక్షులు మౌలానా ఇలియాస్, పటాన్ భాష, మౌలానా అబ్దుల్ సలాం, హనీఫ్, అల్లావుద్దీన్, హఫీజ్ రెహమాన్, యూనిస్, ముజాహిద్, సిరాజ్, ఇద్రీస్, షాకిర్, బాసిత్,అల్లబక్ష్, సమీర్, బషీర్, మునీర్ తదితరులు పాల్గొన్నారు.

పోషకాహారంపై అవగాహన పెంచుకోవాలి: సీడీపీఓ

విశాలాంధ్ర - వలేటివారిపాలెం: ప్రతి ఒక్కరూ పోషకాహారంపై అవగా హన పెంచుకుని సంపూర్ణ ఆరోగ్యంగా జీవించాలని సీడీపీఓ శర్మిష్ఠ సూచించారు. మండలంలోని అత్తంటివారిపాలెం గ్రామంలోని అంగన్వాడీ-2 కేంద్రంలో పోషణ మహా ఉత్సవం కార్యక్రమాన్ని సూపర్వైజర్ సునీత ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు పి.భారతి,కె.రాధ, పి.రమ,కె.మనోహర,హెల్పర్‌జె.లక్ష్మి,తల్లులుతదితరులుపాల్గొన్నారు.

శానాయపాలెంలో మనభూమి -మనదేశం

విశాలాంధ్ర - రాపూరు : రాపూరు మండలంలోని శానాయపాలెం గ్రామంలో మనభూమి- మన దేశం(మేరా మాటి- మేరాదేశ్) కార్యక్రమము రాపూరు మండల బిజెపి ప్రధాన కార్యదర్శి తిక్కమనేని వెంకటరత్నం అద్వార్యా నని ర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి వెంకటగిరినియో జకవర్గ బిజెపి కన్వీనర్ ఎస్ ఎస్ ఆర్ నాయుడు పాల్గొన్నారు. కార్యక్ర మంలో భాగంగా గ్రామంలోని ఇళ్లల్లో తైవాన్ జామ మొక్కలను నాటటం జరిగింది. ఈ కార్యక్రమంఉద్దేశించి నాయుడు మాట్లా డుతూ, భారతీయ జనతా పార్టీ తరపున జరుగు తున్నటువంటి ఏ కార్యక్రమం అయినా తైవాన్ జామ చెట్లను నాటడం జరుగు తుందని, ఇప్ప టివరకు వెంకటగిరి నియోజక వర్గంలో చాలాగ్రా మాలలో వేలా ది తైవాన్ జామ చెట్లు నాటడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు దూడల పెంచలయ్య, ప్రదాన కార్యదర్శి తిక్కమనేని వెంకటరత్నం నాయుడు బూత్ కమిటీ సభ్యులు మరియు గ్రామస్తులుపాల్గొన్నారు.

వై నాట్ 175 కొరకు ప్రతి ఒక్కరు కృషిచేయాలి

ముఖ్యమంత్రి ఆశయాలు ప్రజల్లోకి బలంగా వెళ్లాలి

మేకపాటి రాజగోపాల్ రెడ్డి

విశాలాంధ్ర - వరికుంటపాడు : మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం నందు వాలంటీర్లతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయగిరి నియోజకవర్గం ఇంచార్జ్ మేకపాటి రాజగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ మేనిఫెస్టోను పూర్తిస్థాయిలో అమలు చేసిన ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి చరిత్రలో నిలిచాడని ఆయన అన్నారు. ప్రతి పేద కుటుంబానికి నవరత్నాలు, సంక్షేమ పథకాలు ద్వారా లబ్ధి చేకూరింది అని అన్నారు. ప్రతి సంక్షేమ పథకం లబ్ధిదారులకు చేరడానికి వాలంటరీలే ప్రధానం అని అన్నారు. ప్రతి వాలంటీర్ 50 ఇండ్ల పరిధిలో ప్రభుత్వ పథకాలు కానీ, సంక్షేమ పథకాలు కానీ ఒక్కటి కూడా మిస్ కాకుండా చూడాల్సిన బాధ్యత మీదే అని అన్నారు. ఎన్నికలకు ముందు కానీ తరువాత కానీ వాలంటీర్ల జీతాలు రెట్టింపవుతాయని ఆయన అన్నా రు .భవిష్యత్తు ఎన్నికల్లో వాలంటీర్లే కీలక పాత్ర పోషించి జగన్మో హన్‌రెడ్డిని మరొకసారి ముఖ్యమంత్రి చేసుకుందామని ఆయన అన్నారు .ఈకార్యక్రమంలో మేకపాటి అభినయరెడ్డి, ఎంపీడీవో చేవూరి శ్రీదేవి, అంద్రానాగిరెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ అలి అహ్మద్ ,ఎంపీపీ గవదగట్ల వెంకట లక్ష్మమ్మ, వైస్ ఎంపీపీ దేవరబోయిన మధుయాదవ్, జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు గాజుల తాజుద్దీన్, జడ్పిటిసి సభ్యులు రావిళ్ళ నాగేంద్ర, సింగిల్ విండో చైర్మన్ కామేపల్లి వెంకటరత్నం, జెసిఎస్ కన్వీనర్ బొడ్డు వెంకటేశ్వర రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు మాగంటి శ్రీనివాసులు, మండలంలో నిపలువురుసచివాలయసిబ్బందివాలంటీర్లుపాల్గొన్నారు.

రైతులకు శిక్షణా కార్యక్రమం

విశాలాంధ్ర - వలేటివారిపాలెం: వలేటివారిపాలెం మండలంలోని వలేటివారిపాలెం రైతు భరోసా కేంద్రం నందు రైతులకు మండల స్థాయి శిక్షణ కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి ఎం.హేమంత్ భరత్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నెల్లూరు జిల్లా ఆత్మ (జిల్లా వనరుల కేంద్రం) డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ జి.శివనారాయణ మరియు నెలూరు కృషి విజ్ఞాన కేంద్రం నుండి డి.విజయ్‌కుమార్ నాయక్ పాల్గొన్నారు.రైతులతో శివనారాయణ మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాభావ పరిస్థితులకు చిరుధాన్యాలు అయిన రాగులు ,సజ్జలు, కొర్రలు తక్కువ నీరుతో సాగు అవుతాయన్నారు కనుక రైతులు వాటిని సాగు చేసుకోవాలి సూచించారు అలాగే చిరుధాన్యాలు తినటం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు గురించి వివరించారు. మిల్లెట్ సాగుకి కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకమైన రాయితీలు మరియు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందన్నారు కనుక ప్రతి ఒక్కరూ చిరుధాన్యాలు సాగు చేయాలనిసూచించారు. ఈ కార్యక్రమంలో వలేటవారిపాలెం గ్రామ సర్పంచ్ సాదుశ్రీలత, నెల్లూరు జిల్లా వ్యవ సాయ సలహా మండలి మెంబర్ అనమోలు లక్ష్మి నరసిం హం, వలే టీవారి పాలెం గ్రామ ఉపసర్పంచ్ గురజాల కృష్ణయ్య ,రై తులు పరిటాల వీరస్వామి, పల్లాల వెంకటేశ్వర్లు, బొమ్మ రెడ్డి తిరు పతి రెడ్డి,రైతులు,వ్యవసాయ ఉద్యానవన సహా యకులుషేక్. అల్తాఫ్ ,ఏ. సురేష్ ,ఇ.సురేష్,పి.నాగరాజు,శ్రీకాంత్‌రెడ్డిపాల్గొన్నారు.

రాజశేఖర్ రెడ్డి వర్ధంతిని ఘనంగా నిర్వహించండి



విశాలాంధ్ర - వలేటివారిపాలెం: దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి 14వ వర్ధంతిని మం డలంలో ఘనంగా నిర్వహించాలని మం డలమీడియా అధికారప్రతినిధి పరిటాల వీరాస్వామి ,మండలజేసీఎస్ కన్వీనర్ అనుమోలు వెంకటేశ్వర్లు శుక్రవారం ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహానేత దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 14వ వర్ధంతి సందర్భంగా కందుకూరు శాసనసభ్యులు శ్రీ మానుగుంట మహీధర్‌రెడ్డి పిలుపుమేరకు వలేటివారిపాలెం మండలంలోని అన్ని గ్రామాలలో రాజశేఖర్‌రెడ్డి విగ్రహాలకు ఉదయం 8:30 గంటలకు పూల మాలలు వేసి నివాళులర్పించిన అనంతరం వలేటివారిపాలెంలో ఉదయం 9.00గంటలకు మహానేత దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి 14వ వర్ధంతి జరుగుతుందని కావున ఎం పీపీ మరియు జెడ్పిటీసీ సభ్యులు మరియు మండలంలోని సర్పంచ్‌లు, ఎంపీటీసీ లు,వైఎస్ఆర్సీపీ నాయకులు,సచివాలయ కన్వీనర్లు, గృహ సారధులు,వైఎస్ఆర్సీపీ కార్యకర్తలు, అభిమానులు, అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమంను విజయవంతం చేయవలసిందిగా కోరుచున్నామని అన్నారు

గ్రాస్ ఎన్రోల్మెంట్ రేషియో సర్వే.

విశాలాంధ్ర - కలువాయి : జిఈఆర్ (గ్రాస్ ఎన్రోల్మెంట్ రేషి యో) సర్వేలో భాగంగా మండలంలోని కుల్లూరు 1, 2వ సచివా లయా లను మండల విద్యాశాఖ అధికారి ౨2 శేషగిరిరావు శుక్రవా రం పరిశీలించారు.5 నుంచి 18 సంవత్సరాల వయసుగల విద్యా ర్థులు అందరూ పాఠశాలలోనే ఉండే విధంగా ఎడ్యుకేషన్ అసిస్టె ంట్లు చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం వెంకటరెడ్డి మెయి న్, ఎస్సీ పాఠశాలను పరిశీలించి విద్యార్థులకు స్మార్ట్ టీవీల ద్వారా వినూత్న బోధన ఏవిధంగా జరుగుతుందని పరిశీలించి ఉపాధ్యాయులకు సలహాలు ఇచ్చారు.ఈ కార్యక్ర మంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గురుబ్రహ్మేశ్వరరావు, శ్రీనివా సులు, మరి యుసిఆర్పిలు,మహేష్,నాగేశ్వరరావులుపాల్గొన్నారు.

పెంచలకోన క్షేత్రంలో సామూ హిక వరలక్ష్మీ వ్రతం

విశాలాంధ్ర - రాపూరు: రాపూరు మండలం లోనిపెంచలకోన క్షేత్రంలో వెలసియున్న శ్రీ పెనుశిలలక్ష్మీ నరసింహ స్వామి వారి దేవ స్థానం నందు శ్రావణ శుక్రవారం సందర్భ ముగా సాయం త్రం గం.6.00లకు సామూహిక వరలక్ష్మీ వ్రతం ప్రధా న అర్చకులు ,వేదపండితుల మంత్రో చ్చారణలతో అత్యంత వైభవముగా నిర్వ హించినారు. ఈ సామూ హిక వరలక్ష్మీవ్రతంలో భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి శ్రీ స్వామి వారు అమ్మ వార్ల దర్శించి తీర్థ ప్రసాదములు స్వీకరించారు ఉభ యకర్తలగా ఆలయాల ముఖ్య అర్చ కులు పి.మధుసూదనరావు ధర్మపత్ని సువర్ణలక్ష్మినిర్వహించడం జరిగింది.

అభివృద్ధి కోసం

మరో రోడ్డు బలి కావాలా..?

విశాలాంధ్ర - కందుకూరు రూరల్ : ఒక రోడ్డు కోసం మరో రోడ్డు దెబ్బతిన్న సంఘటన కందుకూరు నుండి ఆనందపురం వెళ్లే దారిలో చోటుచేసుకోండి. కందుకూరులో ట్రాఫిక్ నియంత్రించేందుకు కందుకూరు పట్టణ శివారు ప్రాంతంలో సింగరాయకొండ రోడ్డు నుండి దివి వారి పాలెం, ఆనందపురం రోడ్డు, మాచవరం రోడ్డు మీదుగా నేషనల్ హైవే చేపట్టారు. ఈ నేషనల్ హైవే రోడ్డుకు కోసం ఆనందపురంలో ఒక ప్రైవేటు పొలం కొనుగోలుచేసి మరి ఆ పొలం నుండి మట్టిని అధిక లోడుతో టిప్పర్ల ద్వారా కందుకూరు ఆనందపురం రోడ్డు మీదుగా సరఫరా చేస్తున్నారు. అధిక లోడు తో ఉన్న టిప్పర్ల ఆరోడ్డుపై ప్రయాణం చేయటంతో కందుకూరు నుండి ఆనందపురం పోయే రోడ్డు కుంగిపోయి గుంతలమయంతో మరమ్మత్తులకు గురైంది. దీంతో అటుగా పోయే ప్రజలు నేషనల్ హైవే కోసం కోసం మంచిగా ఉన్న రోడ్డుని నాశనం చేశారని, రాత్రి వేళల్లో వెళ్లాలంటే ఎక్కడ ఏ గుంట ఉంటుందో అర్థం కాక ఇబ్బంది పడుతున్నామని వాపోతున్నారు. అభివృద్ధి చేయటం మంచిదే కానీ దానికోసం ప్రజలు ఎటువంటి ఇబ్బంది పడకుండా చూసుకోవాల్సిన బాధ్యత అధికారులు, నాయకులు పైన ఉంటుంది. ఆదిశగా వారు పని చేయకపోవడం బాధాకరమని ప్రజలు తెలుపుతున్నారు. నేషనల్ హైవే కి సంబం ధించి పనులు పూర్తి అయితే వారు మరమ్మత్తులుకు గురైన ఈ రోడ్డుని అలాగే వదిలేసి వెళ్ళిపోతారు. అటువంటి సందర్భంలో ప్రజలు ఇబ్బందులు పడక తప్పదు. అధికారులు తిరిగి ఆరోడ్డును వేయాలంటే సంవత్సరాల తరబడి అవుతుందని పేర్కొంటున్నారు. అధికారులు, నాయకులు ఆ రోడ్డు నుండి ప్రయాణించాలంటే మేము పడుతున్న మా బాధలను పట్టించుకొని మా సమస్యను పరిష్కరించాలని వారు కోరుతున్నారు.

సజ్జలను కలిసిన ఎమ్మెల్సీచంద్రశేఖర్ రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: ప్రభుత్వ అభివృద్ధి ,సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసు కెళ్లేం దుకు ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామ కృష్ణారెడ్డి ఇచ్చిన సూచనలు సలహాలు గతంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా ఆంధ్రప్రదేశ్ సియం జగన్మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి మరింత విస్తృతంగాతీసుకెళ్లేందుకు విజయవాడలో ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి నిఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి కలిశారు. ఏ రాష్ట్రంలో కూడా ఇన్ని అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలు కావడం లేదని దీనిపై ప్రజలకు మరింత అవగాహన కల్పిం చేందుకు. అడు గులు వేయవలెనని రామకృష్ణరెడ్డి తెలిపారుఅలాగే విద్యా వ్యవస్థకు సంబంధించి కాం ట్రాక్ట్ లెక్చరర్స్‌కు ఐదు సంవత్సరాల నిబంధనను తొలగించి అధ్యాపకులందరినీ క్రమబద్ధీకరించడం.. ప్రభు త్వ పాతశాలల్లో విద్యార్థులకు టోఫెల్ శిక్షణ అన్ని తరగతులలో డిజిటల్ విద్యా బోధన పై చర్యలు తీసు కున్నందుకు సజ్జల రామకృష్ణారెడ్డికి చంద్రశేఖర్ రెడ్డి ధన్యవాదాలు తెలియజేశారు.

స్కందపురి వాణిజ్య సముదాయం ప్రారంభం

విశాలాంధ్ర - కందుకూరు రూరల్ : కందుకూరు మున్సి పాలిటీకి సంవత్సరానికి 25 లక్షలు పైగా ఆదాయం రావడం తధ్యమని దానిని రూ.50 లక్షల వరకు పెంచే విధంగా కొత్త రూముల నిర్మాణం త్వరలో చేపట్టను న్నట్లు కందుకూరు శాసనసభ్యులు మానుగుంట మహీధరరెడ్డి అన్నా రు. పట్టణంలో రైతు బజారుకు ఎదురుగా నిర్మించిన నూతన కందుకూరు పురపాలక సంఘం వాణిజ్య సముదాయాన్ని కందుకూరు శాసన సభ్యులు మానుగుంట మహీధర రెడ్డి శుక్రవారం ప్రా రంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కందుకూరు పట్టణంలో మునిసిపాలిటీ ఆధ్వర్యంలో మొత్తం 46 రూములు కట్టాల్సి ఉందని, ఇప్పటికీ 26 రూములు కట్టడం జరిగిందని ఆయన తెలిపారు. త్వరలో లారీ స్టాండ్ వద్ద 18 రూముల నిర్మాణం చేపట్టనున్నట్లు ఆయన చెప్పారు. వీటితోపాటు లింగయ్య నాయుడు పార్కు వద్ద, 60 అడుగుల రోడ్డులో ఒక్కొక్క రూమ్ చొప్పున నిర్మించనున్నట్లు ఆయన తెలిపారు. త్యాగరాజు స్వామి గుడి వద్ద ఆక్రమణకు గురైన స్థలాన్ని మున్సిపల్ అధికారులు తిరిగి తీసుకున్నారని, ఆ విలువైన స్థలంలో రెండు షాపుల నిర్మాణం త్వరలో జరుగుతుందన్నారు. వీటి ద్వారా వచ్చే ఆదాయం పురపాలక సంఘ నిర్వహ ణకు సరిపోతుందని ఆయన అన్నారు. కందుకూరు మున్సిపాలిటీకి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి రూ. 26.50 కోట్లు నిధులు ఇచ్చారని, ఈ నిధులతో 170. పనులు పట్టణంలో చేపట్టినట్లు ఆయన చెప్పారు. ఈనిధుల్లో ఇప్పటికే రూ.10.80 కోట్ల విలువైన పనులు పట్టణంలో పూర్తి చేసినట్లు ఆయన తెలిపారు. మున్సిపల్ స్థలాలు ఆక్ర మణలకు గురికాకుండా చూడవలసిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు. పట్టణంలో అంతర్గత పైపులైన్ల నిర్మాణం సురేష్ రెడ్డి చికెన్ సెంటర్ వద్ద జరిగిందని, మారెమ్మ మిట్ట వద్ద కూడా త్వరలో అండర్ గ్రౌండ్ పైపులైన్ నిర్మాణం చేపడతామని ఆయన అన్నారు. రూ. 85. లక్షల రూపాయలతో ఆరు స్మశాన వాటికలను త్వరలో అభివృద్ధి చేయనున్నట్లు ఆయన చెప్పారు. వీటి పనులకు నాలుగు ఐదు రోజుల్లో టెండర్లు కూడా చేపడుతామన్నారు. కందుకూరు పట్టణంలో పారిశుధ్యం దృష్ట్యా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఎంతైనా అవసర మన్నారు. ప్రారంభించిన ఎనిమిది షాపులకు నెలకు రూ.84,500 నికర ఆదాయంనెలకు మున్సిపా లిటీకి వస్తుందన్నారు. ఇటీవల నిర్మాణం పూర్తి చేసుకొని ప్రారంభించబడిన ఏరియా ఆసుపత్రి ముందున్న టువంటి డాక్టర్. వైఎస్సార్, షాపింగ్ కాంప్లెక్స్ ద్వారా నెలకురూ.1.4లక్షల ఆదాయం మున్సిపాలిటీకి వస్తుందని వివరిం చారు. పట్టణ ప్రజలు నుడా అను మతులు ఉన్నటువంటి లేఔట్లను మాత్రమే కొనుగోలు చేయాలని, అలా చేయని పక్షంలో భవిష్యత్తులో ఇబ్బం దులు ఎదుర్కోవలసి ఉంటుందని, అలాంటి స్థలాలు కొనుగోలు చేసిన టువంటి లబ్ధిదారులు మున్సిపాలిటీకి దాదాపు 33. శాతం అదనపు రుసుము కట్టవలసి ఉంటుందని ఆయ న ప్రజలకు సూచించారు. ఈ కార్యక్ర మంలో మున్సిపల్ కమిషనర్ మనోహర్, వైకాపా సీనియర్ నాయకులు కాంట్రాక్టర్ తల్లపనేని వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.

ఆర్ఎస్ఆర్‌లో ఘనంగా ఓరియెంటేషన్ ప్రొగ్రామ్స్

విశాలాంధ్ర - బిట్రగుంట: బోగోలు మండలంకడనూతలలోని రామి రెడ్డిసుబ్బరామిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలోశుక్రవారం మొదటి సం వత్సరంబీటెక్‌లో చేరినవిద్యార్థిని విద్యార్థులకు ఓరియంటేషన్ ప్రోగ్రాం ఘనంగా నిర్వహించినట్లుకళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పివిఎస్ రెడ్డి తెలిపారు. పైకార్యక్రమంలోవారు మాట్లాడు తూకళాశాల అందజేస్తున్న అన్నిసౌకర్యాలను అంటేకరికులం నాన్ కరికులం ఎక్స్ట్రా కరికులం గురించి విద్యార్థిని విద్యార్థుల కుఅవ గాహన కల్పించారు. తదనంతరం అన్ని విభాగాలుఅది, పతులుపాల్గొని వారివి భాగాలోఅందజేస్తున్న సౌక ర్యాలుగు రించి పిల్లలకువారి తల్లిదం డ్రులకుతెలియజేశారు. ఈ కార్యక్ర మంలోకళాశాల పరిపాల నాధి కారి ఆర్ వి రమణారెడ్డి అన్నివిభాగాల అధిపతులుప్లేస్మెంట్ అధికారులు నూతనవిద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంచేశారు.

ఎమ్మార్పిస్ మాదిగ ఉద్యోగుల సమాఖ్య డివిజన్ అధ్యక్షుడిగా జడ రాములు ఎన్నిక

విశాలాంధ్ర - కందుకూరు రూరల్ : ఎస్సీ వర్గీకరణ రిజర్వేషన్లను ఏబిసిడిలుగా వర్గీకరించాలని డిమాండ్ చేస్తూ 1994 లో ఏర్పడిన ఉద్యమం మొట్టమొదట భారీ బహిరంగ సభ కందుకూరులో అంకమ్మ గుడి సెంటర్ లో జరిగింది.అప్పటి నుండి ఇప్పటివరకు ఉద్యమంలోనే ఉంటూ నే ఎం ఆ ర్పి ఎస్, ఎమ్మెస్ ఎఫ్ లో క్రియాశీలకమైన పాత్ర పోషించి నేడు మాదిగ ఉద్యోగుల సమాఖ్య డివిజన్ అధ్యక్షుని గా ఎన్నికైన జడ రాములు మాదిగ ని అనేకమంది అభినందిస్తున్నారు. మంద కృష్ణ మాదిగ కి నమ్మిన బంటుగా ఉంటూ ఆది ఆంధ్ర కాలనీలో ఉద్యమాన్ని బలోపేతం చేయడంలో అదే విధంగా కందుకూరు డివిజన్లో ఎంఆర్పిఎస్ ని నిలబెట్టడంలో తన వంతు పాత్ర పోషించి జైలు జీవితాన్ని గడిపారు.మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు పాదయాత్రలు కూడా చేశారు.యంఆర్‌పిఎస్‌తో సేవలు చేసిన రాములు మాదిగ గారు ఎం ఆ ర్పి ఎస్ లో ఉంటూనే ఉద్యోగం సంపాదించి నేడు కందుకూరు డివిజన్ అధ్యక్షునిగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా రాములు మాదిగ మాట్లాడుతూ మంద కృష్ణమాదిగ నాయకత్వం లో పని చేయడం నేను అదృష్టం గా భావిస్తూ కృష్ణ మాదిగ నా పై పెట్టిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఉద్యమంలో కష్టపడి పని చేస్తా నని అన్నారు. నన్ను ఏకగ్రీవ ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికీ, నా ఎన్నికకు మద్దతు తెలిపిన ప్రతిఒక్క నాయకునికి ధన్య వాదాలు తెలిపారు.

రైతులకు శిక్షణ కార్యక్రమం

విశాలాంధ్ర - లింగసముద్రం : మండల వ్యవసాయ శాఖ కార్యాలయంలో వ్యవసాయ శాఖ అధికారి అబ్రహం ఆధ్వర్యంలో రైతులకు శిక్షణ కార్యక్రమం జరిగింది కార్యక్రమానికి హాజరైన డిడిఏ శివన్నారాయణ డాట్ శాస్త్రవేత్త విజయ్ కుమార్లు రైతులకు పూలు అంశాలపై అవగాహన కల్పించారు ముఖ్యంగా పంటల సాగు సస్య రక్షణ ఎరువుల వినియోగం తదితర అంశాల గురించి సంపూర్ణంగా వివరించి అవగాహన కల్పించారు

కౌలు రైతులకు వైఎస్సార్ రైతు భరోసా

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: సీఎం క్యాంప్ కార్యాలయం నుంచి బటన్ నొక్కి నేరుగా లబ్ధిదారులఖాతాల్లో జమచేసినసీఎం జగన్ ఈ సందర్భంగావ్యసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి మాటాడుతు వైఎస్సార్ రైతు భరోసా-పీఎం కిసాన్ పథకం 2019 నుంచి ప్రారంభించి ఐదేళ్ళుసమర్ధవంతంగాసీఎంఆధ్వర్యంలో కొనసాగించడం జరిగింది. మాటఇచ్చిన దానికన్నా మిన్నగా 50వేల సాయాన్నిరూ.67,500 చేయడంఅందరికీతెలిసిందే,ఈ ఘనత సీఎందే అదే విధంగా కౌలు రైతులకు సంబంధించికూడా క్రమం తప్పకుండాసాయంచేయడం,ఈరోజు సీఎంరూ. 109.74 కోట్లు రైతుల ఖాతాల్లో జమచే స్తున్నారు. ఉద్యానవనపంట లకు సంబంధించికూడా ఇన్‌పుట్ సబ్సిడీ కూడా రూ. 11.01 కోట్లుజమ చేయడం జరుగుతుంది. ఒక మంచి సాంప్రదాయాన్ని తీసుకువచ్చి పంటలు దెబ్బతిన్న రైతులకు సీజన్ ముగిసేలోపే ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వాలనే మాట ప్రకారం ఎన్ని అవాంతరాలు వచ్చినా కూడా సీఎం నెరవే రుస్తున్నారు.గత ప్రభుత్వబకాయిలుకూడాచెల్లిస్తూ రైతులకు అవసరమైన అన్ని కార్యక్రమాలుసమర్ధవంతంగా, సంపూ ర్ణంగా సీఎంఅమలు చేస్తున్నారు, దాని వలన సగటున14 నుంచి 15 లక్షల టన్నుల ధాన్యం అధికంగా ఉత్పత్తి చేసుకునే పరిస్థితికి వచ్చాం, ఇదంతా కూడా రైతుల అభివృద్ధి, రైతుల సంక్షేమం, రైతు శ్రేయస్సు కాంక్షించి సీఎంతీసుకున్న నిర్ణయాల ఫలితమే. ఎప్పుడూ నవ్వుతూ ఉండే సీఎంకి ప్రజలు, రైతులు కూడా నవ్వు మొహంతో ఉండాలని ఆకాంక్షించే సీఎంగారికి అందరితోపాటురైతుల ఆశీస్సులు కూడాఉండాలని కోరుకుంటున్నానన్నారు.

నారా చంద్రబాబు నాయుడుతో మేకపాటి చర్చలు

విశాలాంధ్ర - వరికుంటపాడు: మాజీ ముఖ్యమంత్రి టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడును మంగళగిరిలోని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన ఉదయగిరి శాసనసభ్యులు మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి. నెల్లూరు జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకులు వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి. ఈ సందర్భంగా మేకపాటి మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల తర్వాత తనను వైసిపి పార్టీ నుంచి సస్పెండ్ చేసిందని తెలిపారు. ముఖ్యంగా ఆయన మాట్లాడుతూ ఉదయగిరి నియోజకవర్గంలో తన ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం తెస్తానని అన్నారు. తన సొంత క్యాడర్ సహకారంతో తెలుగుదేశం విజయం నూటికి నూరు శాతం ఖాయం అని అన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి సొంత క్యాడర్ కలిగిన వ్యక్తి అని అలాంటి వ్యక్తి టిడిపికి అండగా నిలవడంతో ఉదయగిరి కోటపై తెలుగుదేశం జెండా ఎగరడం ఖాయమనిఅన్నారు. మేకపాటికి చంద్రబాబు నాయుడు పూర్తిస్థాయిలో అభయం ఇచ్చినట్లు నియోజకవర్గంలో గుసగుసలు వినిపిస్తున్నాయి. రానున్న రోజుల్లో ఉదయగిరి రాజకీయాలు ఎలా ఉంటాయో వేచి చూడాలి.

నూతన పెన్షన్లు పంపిణీ చేసిన ఎంపీపీ

విశాలాంధ్ర - అనుమసముద్రంపేట: ప్రభుత్వం అర్హులైన వారికి మంజూరు చేసిన పెన్షన్లను శుక్రవారం ఎంపీపీ శ్రీమతి బి పద్మజా రెడ్డి లబ్ధిదారులకు అందజేశారు.శుక్రవారం ఏ.ఎస్.పేట మండలములోని శ్రీకొలనులో కొత్తగా మంజూరు అయిన నూతన పెన్షన్ లు ,బుక్ నగదు మొత్తమును పంపిణీ చేశారు.. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రభుత్వం సంక్షేమ అభివృద్ధి పథకాలను ఎన్ని ఇబ్బందులు ఉన్నా కొనసాగిస్తుందన్నారు. సామాజిక భద్రతా పెన్షన్లను క్రమం తప్ప కుండా అందిస్తోందని అర్హులైన వారందరినీ ఎంపిక చేసి వారికి కూడా అందజేస్తున్నారని తెలిపారు. మం డలములో గత మాసంలోని మొత్తం 4350 పెన్షన్లు తో కలిసి నూతనంగా మంజూరు అయన 135 పెన్షన్లు అదనంగా పంపిణీ చేయటం జరుగతుందని తెలిపారు. అంతే కాకుండా మరో 104 క్రొత్త పెన్షన్లు ఈ నెల 5వ తేదీ లోగా అదనం గా మంజూరు కానున్నాయని ఆమె తెలియజేశారు.

అల్ట్రా సౌండ్ స్కానింగ్ సెంటర్లు తనిఖీ

విశాలాంధ్ర - కందుకూరు రూరల్: కందుకూరు పట్టణ ప్రముఖ నర్సింగ్ హోమ్లలో అల్ట్రా సౌండ్ స్కానింగ్ సెంటర్లను కందుకూరు ఉప జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ యం. ప్రియంవద ఏరియా హాస్పిటల్ , సుల్తాన్ మొహిదీన్ నర్సింగ్ హోమ్, సంకల్ప హాస్పిటల్, మరియు కోటారెడ్డి హాస్పిటల్ లలో స్కానింగ్ సెంటర్లను తనిఖీ మరియు పర్యవేక్షణ చేయడం జరిగినది. ఈ పర్యవేక్షణ లో భాగంగా లింగ నిర్ధారణ పరీక్షలు చేసినా, ప్రోత్సహించినా అటువంటి వారిపై కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా తెలియ చేశారు స్కానింగ్ సెంటర్లలో జరిగే రికార్డులను అన్నింటినీ పరిశీలించారు. ముఖ్యంగా లింగ నిర్ధారణ చట్ట రీత్య నేరం అని అందరికీ తెలిసేటట్లుగా స్కానింగ్ సెంటర్లలో కనిపిం చేటట్లు ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ వైద్యాధికారి డాక్టర్ పి. బ్యూలా గ్రేస్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర విద్యా వైజ్ఞానిక రాజకీయ తరగతులను విజయవంతం చేయండి

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు : ఈనెల 8వ తేదీ నుంచి 10వ తేదీ వరకు తిరుపతి నగరంలో నిర్వహించనున్న రాష్ట్ర విద్యా వైజ్ఞానిక రాజకీయ తరగతులను విజయవంతం చేయాలని పిడిఎ స్యు జిల్లా అధ్యక్షులు టి. లెనిన్ ,కార్యదర్శులు మహేష్, జానీలు సంయుక్తంగా పిలుపునిచ్చారు. స్థానిక ఆర్.ఐ.ఓ. కార్యాలయంలో శుక్రవారం ఆర్.ఐ. ఓ .ఏ. శ్రీనివాసులు చేత పోస్టర్లు రిలీజ్ చేయ డం జరిగిందని తెలిపారు .అనంతరం మాట్లాడుతూ పిడిఎస్ యు వ్యవస్థాపకులు కామ్రేడ్ జార్జి రెడ్డి జన్మించిన ఉమ్మడి చిత్తూరు జిల్లా తిరుపతి నగరంలో విద్య వైజ్ఞానిక తరగతులు జరగ నున్నాయని అన్నారు. మొదటిరోజు జార్జిరెడ్డి స్వగ్రామం అయిన చెల్లవారి పల్లి నుండి శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ వరకు జార్జిరెడ్డి స్మారక బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నామని ఈ ర్యాలీలో ముఖ్య అతిథు లుగా జార్జిరెడ్డి సహచరులు ప్రదీప్ , జార్జిరెడ్డి మూవీహీరోడైరెక్టర్ హాజరవుతారని అన్నారు ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు నాయకులు పాల్గొన్నారు.

నేడు దివంగత నేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతికి నివాళులు

విశాలాంధ్ర - రాపూరు : దివంగత నేత ఉమ్మడి ఆంధ్రరాష్ట్ర మాజీ ముఖ్యమంత్రివర్యులు స్వర్గీయ డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి శనివారం వర్ధంతి సందర్భంగా రాపూరు పట్టణంలోని వైఎస్సార్ విగ్రహం వద్ద రేపు ఉదయం,10 గంటలకు ప్రజలు గుండెల్లో నిండి పోయిన ప్రియతమ నా యకుడు స్వర్గీయ డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డికి పూలమాలలు వెసి నివాళులర్పించడం జరుగుతుంది రాపూరు మండలంలోని జడ్ పిటిసిలు, ఎంపి పి,ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, వైస్ సర్పంచ్‌లు మండల వైఎస్ ఆర్సీపీనా యకు లు,కార్య కర్తలు, అభిమానులు,సచివాలయ కన్వీనర్లు, సొసైటీచైర్మన్, జిల్లా, ప్రధాన కార్యదర్శి, జెసిఎస్ కన్వీనర్లు, గృహసారథులు మరియు వివిధ పోస్టులో ఉన్న ప్రతి ఒక్కరు,రేపు ఉదయం, 10 గంటలకు వైఎస్ఆర్, విగ్రహంవద్దకు వచ్చి కార్యక్రమములో పాల్గొనాలని రాపూరు మండల వైఎస్ఆర్ సిపి నాయకులుతెలి యజెసారు.

అవినీతిపై ప్రశ్నిస్తే తప్పా?

అక్రమంగా గ్రావెల్ తవ్వితే తప్పు కాదా?

- పోలీసులకు, ప్రభుత్వానికి పసుపులేటి సూటి ప్రశ్న

విశాలాంధ్ర - కావలి : నియోజకవర్గం గ్రావెల్ మాఫియాకు కేరాఫ్ అడ్రస్ గా మారిపోయిందని పిఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత పసుపులేటి సుధాకర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. శుక్రవారం స్థానిక ట్రస్ట్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా ఎక్కడవడితే అక్కడ చెరువులలో వందల క్యూబిక్ మీటర్లలో గ్రావెల్ తవ్వేస్తుంటే... ఇదేంటి అని ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెడుతున్నారని మండిపడ్డారు. ప్రజలకు గ్రావెల్ మాఫియా గురించి వివరించేందుకు పోస్టర్లు అతికిస్తే... అతికించే వారిని అరెస్టు చేసి కేసులు పెట్టడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. పోస్టర్లు అంటిస్తే తప్పు ఎలా అవుతుందని, గ్రావెల్ అక్రమంగా తవ్వితే తప్పు కాదా అని సూటిగా పోలీసులను, ప్రభుత్వాన్ని పసుపులేటి ప్రశ్నించారు. 2019 ఎన్నికల కంటే ముందు నుంచే ప్రజలకు విస్తృతంగా సేవలందిస్తున్న తాము ప్రజాసేవకే అంకితం అన్నారు. 15 సంవత్సరాలుగా రాజకీయాల్లో ఉన్న ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి గ్రావెల్, ఇసుక తవ్వడం తప్పితే ప్రజలకు ఏం చేశారో చెప్పాలని సవాల్ విసిరారు. దమ్ముంటే గ్రామాల్లో ఇద్దరం కలిసి పర్యటిద్దామని, ప్రజలే ఎవరేం చేసారో చెబుతారని అన్నారు. కల్తీ మద్యాన్ని విచ్చలవిడిగా పంపిణీ చేసి మన్నెమాల సుకుమార్ రెడ్డిని ఇరికించిన ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి కక్షపూరిత రాజకీయాల్లో చేయడం మానుకోవా లన్నారు. సిద్ధాంత పరంగా తాను ప్రజలకు సేవ చేస్తున్నానని అన్నారు. తమ కార్యకర్తలు జోలికి వస్తే చూస్తూ ఊరుకోమని, గ్రావెల్ మాఫియా పై ఉక్కు పాదం మోపుతామని, ఎక్కడి గ్రావెల్ తవ్విన అడ్డుకుంటామని హెచ్చరించారు పసుపులేటి సుధాకర్. మూడు రోజులుగా ప్రతి ప్రాం తంలో మనం చూస్తున్నామని, కేజీఎఫ్ - 3 తరహాలో గ్రావెల్ తవ్వేసారని, ఆర్డీఓ కి ఈ విష యంపై ఫిర్యాదు చేస్తే తమకు సంబంధం లేదని చేతులెత్తేసారని చెప్పారు. పోస్టల్ అతికించితే తమని, తమ కార్యకర్తలని పోలీసులు బెదిరించారని, పోలీసులు, రెవెన్యూ, మైనింగ్ శాఖలు ఎమ్మెల్యే కనుసన్నల్లో నడుస్తున్నాయని ధ్వజమెత్తారు. త్వరలోనే ప్రజలు ఎమ్మెల్యేకు బుద్ధి చెబుతారని ఆయన అన్నారు.

భవన నిర్మాణ కార్మికుడికి ఆర్ధిక సహాయం

విశాలాంధ్ర - కావలి : భవన నిర్మాణ సమయంలో ప్రమాదబారిన పడి గాయపడిన కార్మికుడికి సెంట్రింగ్ యూనియన్ నాయకులు రూ.20 వేలు ఆర్థిక సహాయంచేశారు. కావలి వైకుంఠ పురానికి చెందిన భవన నిర్మాణ కార్మికుడు ఉదయగిరి శివయ్య గత కొన్ని రోజుల క్రితం పని చేస్తున్న సమయంలో రెండో అంతస్తు పై నుంచి ప్రమాద వశాత్తూ క్రింద పడిపోయి తలకు పెద్ద గాయం కావడం జరిగింది. భవన నిర్మాణ కార్మికుడు శివ ను ఆదుకోవడం కోసం సెంట్రింగ్ యూనియన్ అధ్యక్షుడు చిన్న పుల్లయ, గౌరవ అధ్యక్షుడు వేమిరెడ్డి క్రిష్ణా రెడ్డి,తలకాయల .క్రిష్టయ్య, కార్యదర్శి యస్ డి.మహమ్మద్ బాషా, సహాయ కార్యదర్శి తుళ్ళూరు సుధాకర్, ఉపాధ్యక్షులు ఉప్పాల.రాము, 38 వార్డు మాజీ కౌన్సిలర్ గుడ్లూరు.మాల్యాద్రి, మేస్త్రి గౌస్ బాషాలు కార్మికుని భార్య మనీషాకు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వేమిరెడ్డి క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ శివయ్య భవన నిర్మాణ సమయంలో పైనుంచి పడి తలకు బాగా దెబ్బతిని ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఉన్నారని, అతనికి మా సెంట్రింగ్ యూనియన్ తరపున ఆర్థిక సాయం అందజేశామని తెలిపారు. అవసరమైతే మరలా కూడా సాయం అందజేస్తామని, శివయ్యకు సెంట్రింగ్ యూనియన్ ఎప్పుడూ అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు.

ఎమ్మెల్యేకు ఘన స్వాగతం

విశాలాంధ్ర - కావలి : పట్టణంలోని 32 వ వార్డులో గడప గడప మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా పర్యటించిన స్థానిక ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ రెడ్డికి మహిళలు, వృద్ధులు, అవ్వ తాతలు ఘన స్వాగతం పలికారు. శుక్రవా రం 32వ వార్డులో గడపగడప మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే కు గ్రామ ప్రజలు హారతులు పట్టి, శాలవాలతో ఘనంగా సత్కరించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ పాలనలో సమస్యలని పరిష్కారం అవుతున్నాయని ,ఏ పథకమైనా ఇంటి వద్దకే వస్తున్నాయని ఎమ్మెల్యేకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వాలంటీర్ల వ్యవస్థతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ కు ఉన్నతమైన పేరు వచ్చిందని మహిళలు ఎమ్మెల్యేతో అన్నారు. రాబోయే ఎన్నికలలో భారీ మెజార్టీతో మరోసారి ఎమ్మెల్యేని చేసి తీరుతామని మహిళలు పేర్కొన్నారు. ప్రతి పథకం తమకు తెలియకు ండానే తమ ఇంటికి డబ్బులు వస్తున్నాయని, ఈ సంక్షేమ పథకాలు ఏ ప్రభుత్వం చేపట్టలేదని, రాష్ట్రంలో మరల మరోసారి వైఎస్ఆర్సిపి ప్రభుత్వం అధికార ంలోకి వస్తుందని వృద్ధులు చెప్పారు. తమరు మమ్మల్ని ఓట్లు వేయమని అడగాల్సిన అవసరం లేదని, ఎన్నికలు ఎప్పుడు వచ్చినా మరో మారు మిమ్మల్ని అత్యంత భారీ మెజార్టీతో గెలిపించి తీరుతామని ఎమ్మెల్యేకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తమ దృష్టికి వచ్చిన సమస్యలన్నీ పరిష్కరించామని, ఇంకా ఏమైనా ఉంటే తిరిగి తెలుసుకోవాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఆదేశించారని, అందుకే ఈ గడప గడప కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. వార్డుల్లో ప్రాంతాల్లో తిరుగుతుంటే ప్రతి ఒక్కరూ మాకు పథకాలన్నీ అందాయని చెప్పుండడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ప్రతిపక్షాలు చేస్తున్నా ఆరోపణలు ప్రజలు నమ్మే పరిస్థితులు లేవన్నారు. ఈ కార్యక్రమంలో కావలి కమిషనర్ కిరణ్, పట్టణ అధ్యక్షులు కేతిరెడ్డి శివ కుమార్ రెడ్డి, వార్డు ఇన్చార్జీలు కొండలరావు, లక్ష్మణరావు, కనపర్తి రాజశేఖర్, కుందుర్తి కామయ్య, కుందుర్తి శ్రీనివాసులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

రైతులకు శిక్షణ కార్యక్రమం

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు : ఉలవపాడు మండల కేంద్రంలో ఆత్మ వారి సౌజన్యంతో రైతులకు మండల స్థాయి శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గురువారం జిల్లా వనరుల కేంద్రం, నెల్లూరు వ్యవసాయ సహాయ సంచాలకులు సి. మారుతి దేవి మాట్లాడు తూ చిరుధాన్యాలలో ఇనుము, ఖనిజ లవణాలు మరియు పీచు పదా ర్థాలు అధికమని అన్నారు. వీటిలో ఉండే అనేక రకాల పోషకాలు శరీరానికి చాలా మేలు చేస్తా యని, మన ఆరోగ్యాన్ని కాపాడ తాయని తెలియచేశారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతులతో చిరుధా న్యాలని సాగు చేసుకోవాలనీ మరియు వాటి సాగు వివరాలను వివరించారు. కృషి విజ్ఞాన కేంద్రం, నెల్లూరు, పంటల ఉత్పత్తి విభాగ శాస్త్రవేత్త డా. కె. కిరణ్ కుమార్ రెడ్డి వరి మరియు వేరుశనగ పంటలలో ఎరువులు మరియు కలుపు యాజమాన్య పద్ధతులను వివరించారు. వేరుశనగలో అధిక దిగుబడి కొరకు టాగ్-24 బదులు టి సి జి ఎస్-1694 రకాన్ని సాగు చేసుకోవాలని, ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం, తిరుపతిలో విత్తనం అందుబాటులో ఉందని చెప్పారు. ఉలవపాడు వ్యవసాయ అధికారి బి. తిరుమల జ్యోతి మట్టి పరీక్షలు కచ్చితంగా చేయించుకోవాలని, వాటి ఫలితాలు ఆధారంగా ఎరువులు మోతాదు నిర్ణయించుకొని ఖర్చు తగ్గించుకోవాలని సూచించారు. మట్టి నమూనా సేకరణా పద్ధతి మరియు పచ్చి రొట్ట ఎరువుల ప్రాముఖ్యత మరియు వాటి అవశ్యకత గురించి కృషి విజ్ఞాన కేంద్రం, నెల్లూరు, వ్యవసాయ వాతావరణ విభాగ శాస్త్రవేత్త వి. తేజస్విని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల రైతులు మరియు వి.ఏ.ఏలు పాల్గొన్నరు.

మేకపాటి విజయం ఖాయం

----- బొడ్డు వెంకటేశ్వర రెడ్డి -----

విశాలాంధ్ర - వరికుంటపాడు: స్థానిక ఎంపీడీవో కార్యాలయం నందు వాలంటీర్లతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉదయగిరి నియోజకవర్గం ఇంచార్జ్ మేకపాటి రాజగోపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై వాలంటీర్లకు పలు సూచనలు సలహాలు చేశారు. ఈ సందర్భంగా మేకపాటిని శాలు వా పూలదండతో ఘనంగా సన్మాని ంచిన జేసీ ఎస్ కన్వీనర్ బొడ్డు వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఉదయ గిరిలో మేకపాటి విజయం కాయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ నాయకులు,సచివాలయసిబ్బంది,అంబటిరాజేష్‌యాదవ్ పాల్గొన్నారు.

నక్కల కాలువ పనులకు రూ.3 కోట్లు

విశాలాంధ్ర- ముత్తుకూరు : నక్కల కాలువ మరమ్మతులు10 కోట్ల రూపాయలతో కాదని మూడు కోట్ల 20 లక్షల రూపాయలతో మాత్రమే టెండర్లు పిలవడం జరిగిందని, సోమిరెడ్డి ఆవాస ఆరోపణలు చేయడం తగదని ముత్తుకూరు, వెంకటాచలం మండలాల రైతులు తెలిపారు. శుక్రవారం మండలంలోని పొట్టెం పాడు వద్ద నక్కల కాల్వ వద్ద యంత్రాలతో జరుగుతున్న పనులను రైతులు పరిశీలించి విలేకరులతో మాట్లాడుతూ 1992లో అప్పటి ఎమ్మెల్యే సివి శేషారెడ్డి నక్కల కాలువ విస్తరణ పనులకు నిధులు మంజూరు చేయించి కాలువను విస్తరించడం జరిగిందన్నారు. అప్పటినుండి గతంలో వచ్చిన పాలకులు ఎవరు నక్కల కాలువ పనులను ఎవరు చేయక పోవడం విచారకర మన్నా రు. 2015లో వచ్చిన వరదల వల్ల ఈ ప్రాంతంలో సుమారు 100 కోట్ల రూపాయల రొయ్యల చెరు వులు దిగిపోయి రొయ్యలు ఏటి పాలైన ఆయని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే పంటలు కూడా కొట్టు కుపోవడంతో నాడు అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి వచ్చి పరిశీలించారే తప్ప కాలువ మరమ్మతులకు ఎలాంటి నిధులు కూడా కేటాయించకపోవడం విచారకరమన్నారు. అయితే కాకాని గోవర్ధన్ రెడ్డి మంత్రి అయ్యాక తాము ఆయన వద్దకు వెళ్లి నక్కల కాలువ కట్టలపై కంపచెట్లు పెరిగిపోవడం వల్ల , గుర్రపు డెక్క కాలువలో పూర్తిగా ఉండడంవల్ల వర్షాలు పడినప్పుడు తిరిగి తమ పంటలకు, రొయ్యల చెరువులకు ఇబ్బంది కలుగుతుందని ఆయన దృష్టికి తీసుకుని వెళ్ళగా వెంటనే స్పందించిన కాకాని గోవ ర్ధన్ రెడ్డి తన సొంత నిధులతో కాలువను మరమ్మతులు చేస్తున్నారని రైతులు తెలిపారు. అయితే స్వార్థ రాజకీ యాల కోసం టెండర్లు తెలవక ముందే 10 కోట్ల రూపాయల పనులను ముందే చేస్తున్నారని మంత్రి పై ఆరోపణలు చేయడం విచారక రమన్నారు. సోమిరెడ్డిని సర్వేపల్లి ప్రజలు తన నాయకత్వం వద్దంటూ ఎప్పటికీ నాలుగు పర్యాయాలు ఓడించారని, అయినా సోమిరెడ్డి సర్వేపల్లి వీడకపోవడం విచారకర మన్నారు. వచ్చే ఎన్నికల్లో కూడా సోమిరెడ్డి ఓడిపోవడం తధ్ధిమని దీంతో ఆయన ఈ నియోజ కవర్గంలో వరుసగా ఐదుసార్లు ఓడిపోయిన చరిత్ర హీనుడిగా మిగిలిపోతాడు అన్నారు. సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఏనాడు తన సొంత నిధులను వెచ్చించి నియో జకవ ర్గంలోని ప్రజల కోసం గానీ, రైతుల కోసంగాని ఏ ఒక్క పని కూడా చేయలేదని ఆరోపించారు. ఈ కాలువ మరమ్మ త్తులు పూర్త యితే రెండు మండలాల రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఉండవని వారు తెలిపారు. అలాగే ఇప్పటికే కాల్వ పనులు చేయ డం జరిగిందని అయితే మూడు కోట్ల 20 లక్షల రూపాయలు టెండర్ ద్వారా వచ్చిన మిగిలిన మొత్తాన్ని రైతులమైన మేము చందాలు వేసుకుని ఐదు కోట్ల రూపాయలుగా సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డికి ఇస్తామని ఆయన్ని ఈ పనులు చేయాలని రైతులు కోరారు. రైతులకు మేలు చేసే కార్యక్ర మాలకు అడ్డు రావడం సోమిరెడ్డికి పరిపాటిగా మారిందన్నారు. అలాగే వచ్చే ఎన్నికలకు నక్కల కాలం అంశం మీదనే కోటికి దిగాలని రైతులు సోమిరెడ్డికి సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో వెంకటా చలం వ్యవ సాయ బోర్డు కమిటీ చైర్మన్ దిలీప్ కుమార్ రెడ్డి, జడ్పిటిసి సభ్యులు బందెల వెంకటసుబ్బయ్య, నాయకులు జనార్దన్ రెడ్డి, ఆలపాక సీనయ్య, శేషయ్య, శ్రీధర్ రెడ్డి, రామ సుబ్బారెడ్డి, కోదండరామిరెడ్డి,ప్రతాప్,సుబ్రహ్మణ్యం,జమీల్‌భాష,గోపాల్,హరికృష్ణ,మస్తాన్,వెంకటాచలం,ముత్తుకూరుమండలాలరైతులు, పాల్గొన్నారు.